వైభవంగా ఎల్లమ్మ జాతర



లింగంపల్లిలో బోనాలతో ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

- బోనం కుండలతో ప్రదక్షిణలు
- నైవేద్యాలు సమర్పించిన భక్తులు

నారాయణపేట రూరల్: గ్రామీణ ప్రజల ఆరాధ్య దైవం ఎల్లమ్మతల్లి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలోనే అత్యంత ప్రాముఖ్యం కల్గిన లింగంపల్లి గ్రామం మంగళవారం జనసంద్రంగా మరింది. అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు.

సాయమ్మ నోటికి తాళం..

జాతర ఉత్సవాల్లో మొదటి రోజు సాయమ్మ నోటికి తాళం వేయడమే ప్రదాన ఘట్టం. అమ్మవారి భక్తురాలు సాయమ్మను మేళతాళాలు, బోనం కుండలతో వైభవంగా ఊరేగిస్తూ ఆలయానికి తీసుకొచ్చారుర. సాయమ్మ శరీరానికి పుట్టం వేపాకును చుట్టి.. ముఖానికి కుంకుమ, పసుపుతో అలంకరణ చేశారు. బైండ్లోలు గవ్వలదండ వేసి ఆమె నోటికి రాగితో కూడిన చువ్వతో తాళం వేయడంతో భక్తులందరిని అబ్బురపరిచింది. అనంతరం పెద్ద బోనం కుండతో కలిసి అమ్మవారి ఆలయం చుట్టు రెండు ప్రదక్షిణలు చేసి పరుశురాముని సన్నిధికి తీసుకుని వెళ్లి తాళం తీశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించారు.

ఎమ్మెల్యే పూజలు..

ఎల్లమ్మతల్లిని స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డితో పాటు వివిద పార్టీల నాయకులు దర్శించుకుని పూజలు చేశారు. రూరల్ ఎస్ఐ రాయుడు ఆధ్వర్యంలో భద్రతా చర్యలు చేపట్టగా డీఎస్పీ లింగయ్య ప్రత్యేక్షంగా పరిశీలించారు. కోటకొండ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు.



లింగంపల్లిలో సాయమ్మ నోటికి తాళం వేసి ఆలయంలోకి తీసుకుని వెళ్తున్న మ్యాతర్లు

మక్తల్: పట్టణంలో మంగళవారం యల్లమ్మకుంటలోని ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వేపకాకుతో పుట్టం కట్టుకోని ఊరేగింపుతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

ఊట్కూరు: మండలంలోని బిజ్వార్, ఊట్కూరు గ్రామాల్లో రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి కోడిపుంజులు నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో భక్తులు శంకర్‌గౌడ్, రాములుగౌడ్, గీత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మరికల్: మండలంలోని పెద్దచింతకుంట గ్రామంలో కట్టమీది ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బోనాలతో వెళ్లి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. గజ్జలమ్మ, జములమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

కృష్ణా: మండలంలోని కున్సీ గ్రామంలో రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాల్లో భాగంగా పల్లకి సేవ నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలతో వందలాది మందితో శోభాయాత్ర నిర్వహించారు. దేవి జానపద నాటకం(బైలాట) నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో చేగుంట శ్రీక్షీరాలింగ మహాస్వామి, అర్చకులు శరణప్ప పాల్గొన్నారు.

దామరగిద్ద: మండల కేంద్రంలో ఎల్లమ్మ తల్లి జాతర ఘనంగా జరిగాయి. ప్రత్యేక వంటకాలతో బోనాలను భక్తులు అమ్మవారికి సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

జములమ్మకు పూజలు..

ధన్వాడ: మండల కేంద్రంలోని జములమ్మ దేవాలయం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగంపల్లి ఎలమ్మ జాతర ఉత్సవాల సందర్భంగా జములమ్మకు పూజలు నిర్వహించడం ఆనవాయితిగా వస్తోంది.

ఘనంగా మహాపడి పూజ..

మాగనూర్: మండల కేంద్రం పరిధిలోని పెగడబండ గ్రామంలో శివస్వాములు మహాపడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భజన కార్యక్రమంతో పాటుగా మహాయాగం మెట్ల పూజ చేశారు. కార్యక్రమంలో నాయకులు శివరాంరెడ్డి, జయానంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



యల్లలింగేశ్వర రథోత్సవం..

మక్తల్: మండలం గుర్లపల్లి గ్రామంలో యల్లలింగేశ్వర దేవాలయంలో రథోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నేరడు గోమ్ పీఠాధిపతి సిద్ధలింగేశ్వర మహాస్వామి, ఆదిత్య పరాశ్రీస్వామి, వివిధ గ్రామాలకు చేందిన భక్తులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేటి సమాజంలో ఇంటర్‌నెట్ భాగమైంది



నారాయణపేట: నేటి సమాజంలో ఇంటర్‌నెట్ ఓ భాగమైందని ట్రైనీ కలెక్టర్ గరిమ అన్నారు. సేఫర్ ఇంటర్‌నెట్ డే సందర్భంగా మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి మనిషి జీవితంలో గోప్యత ఎంతో ముఖ్యమన్నారు. సైబర్ మోసాలకు గురి కాకుండా జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ జయసుధ, సీడీ సెక్షన్ సూపర్‌రింటెండెంట్ అఖిల ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతో ఆరోగ్యం మెరుగు



నర్వ: నిత్య ధ్యానంతో ఆరోగ్యం మెరుగవుతుందని హార్ట్ ఫుల్‌నెస్ సంస్థ సమన్వయకర్తలు నారాయణ, సత్యనారాయణ, శివకుమార్ అన్నారు. మూడు రోజులుగా జక్కన్నపల్లి గ్రామంలో ఏకాత్మాభియాన్‌లో భాగంగా ధ్యానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ధ్యానులు ఎల్లప్పుడు ఆరోగ్యంగా, ఆధ్యాత్మికంగా ఉత్తమ మార్గంలో నడుస్తారన్నారు. కార్యక్రమంలో జక్కన్నపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కోట్ల నాగిరెడ్డి, కొంకల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండు బైక్‌లు ఢీ.. నలుగురికి గాయాలు

ఊట్కూరు: మండల కేంద్ర శివారులోని మోడార్ ప్రాంతంలో ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీకొని నలుగురు గాయాలపాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. పెద్దపొర్ల గ్రామానికి చెందిన అంజలయ్య, వదిన నాగమ్మతో కలిసి ఊట్కూరుకు బైక్‌పై వస్తుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. దీంతో అంజలయ్య, నాగమ్మలతోపాటు మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు గాయపడిన వారిని 108లో ఏరియా ఆసుపత్రికి తరలించారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



కోస్గిరూరల్: క్రీడలతోనే మానసిక ఉల్లాసం లభిస్తుందని ఏబీవీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నరేష్ తేజ అన్నారు. మంగళవారం పట్టణంలోని వేద ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని చేపట్టిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక దృఢత్వం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాలెం ప్రశాంత్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బద్రీనాథ్, ఏబీవీపీ జిల్లా కన్వినర్ నరేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయాలి



దామరగిద్ద: పేట– కొడంగల్ ఎత్తిపోతల పథకం పనుల్లో భాగంగా సాగు భూములను కోల్పోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గోపాల్, మండల కార్యదర్శి అంజిలయ్యగౌడ్ డిమాండ్ చేశారు. జయమ్మ చెరువు సమీపంలో పంప్‌హౌస్, పవర్ స్టేషన్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులను కలిసి వారితో మాట్లాడారు. రైతులకు ముందస్తు సమాచారం గ్రామ సభల ద్వారా తెలియజేయాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు అనుసరించి 2013 చట్టం ప్రకారం పరిహారం అందించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు జోషి, అరుణ్, సాదు మోహన్, మహేష్, రూతులు బాబునాయక్, మాజీ సర్పంచ్ శరణ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల ఆరోపణలు పట్టించుకోవద్దు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

మరికల్: ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయని వాటిని ప్రజలు పట్టించుకోవద్దని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. మరికల్ రైతు వేదిక వద్ద మంగళవారం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పదిఏళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్‌కార్డులు, ఇళ్లు మంజూరు చేయలేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన 14 నెలల్లోనే అర్హులైన అందరికీ ఇళ్లు, రేషన్ కార్డులతో మరిన్ని పథకాలు అమలు చేశామన్నారు. ఆర్టీసీ బస్సుల కొరత ఉన్నందున్న అదనంగా 20 బస్సులు తర్వలోనే పేట డిపోకు వస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీఓ కొండన్న, వీరన్న, చెన్నయ్య, రవిగౌడ్, హరీష్, రాజేష్, రామకృష్ణ, గోవర్ధన్, రఘు, రామకృష్ణారెడ్డి, గోపాల్, రఘుపతిరెడ్డి, రాజులు పాల్గొన్నారు.

అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం..

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అధికారుల తీరుపై ఎమ్మెల్యే పర్ణికారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే హాజరవుతున్నా కనీసం ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేయరా అంటూ మండిపడ్డారు. మండలంలో పంచాయితీ శాఖ, రెవెన్యూ అధికారులు ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, నిజాయతీగా పని చేయాలనుకుంటేనే నియోజకవర్గంలో విధులు నిర్వహించాలని హెచ్చరించారు. ఈ విషయంపై స్పందించిన తహసీల్దార్ అనిల్‌కుమార్ బదిలీపై కొత్తగా వచ్చానని నాలుగు పథకాల అమలు విషయంలో బిజీగా ఉండటం వల్ల బ్యానర్ కట్టడం ఆలస్యమైందన్నారు. ఇలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యేతో పేర్కొన్నారు.

ఆడబిడ్డలకు ఆర్థిక భరోసా..

దామరగిద్ద: ప్రతి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక భరోసా కల్పించేందుకే ప్రభుత్వం కల్యాణలక్ష్మి ద్వారా రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేస్తుందని ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో తహసీల్దార్ సమక్షంలో 136 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాయిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారాక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. జిల్లాకు ఇంటిగ్రేట్ స్కూల్ కోసం రూ.200 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు సదాశివులు తహసీల్దార్ సింధుజా, ఎంపీడీఓ సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధల మేరకే రోడ్డు పనులు



బాధితులతో మున్సిపల్ కమిషనర్ నాగరాజు

మద్దూరు: ప్రభుత్వ నిబంధల మేరకే రోడ్డు పనులు చేపడుతున్నట్లు మద్దూరు మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ నాగరాజు అన్నారు. రెనివట్ల నుంచి మోమినాపూర్ మీదుగా అంబగాపూర్ వరకు దాదాపు రూ. 20 కోట్ల నిధులతో పనులు చేపట్టారు. రెనివట్ల గ్రామంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఇళ్లను కూల్చే పనులు చేపట్టగా బాధితులు మంగళవారం పనులు అడ్డుకున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న కమిషనర్ బాధితులతో మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఇళ్లు తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. నష్టపరిహారం అందేలా చూడాలని బాధితులు కోరాగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని కమిషనర్ బాధితులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కృష్ణా: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి నిరుపేదకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 75 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజప్పగౌడ, యువజన అధ్యక్షుడు సర్ఫరాజ్, వీరేంద్రపాటిల్ తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి 53 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నేరవేరుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీడీఓ రహ్మతుద్దీన్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్: మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఆర్ఓ చింత రవి, ఎంపీడీఓ ధనుంజయగౌడ్, నాయకులు ఎల్కోటి నారాయణరెడ్డి, యగ్నేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపనలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

బహీన వర్గాల సంక్షేమం కోసం కృషి

మక్తల్: బడుగు బహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మక్తల్ మండలం అనుగోండ నుంచి దాదాన్‌పల్లి క్రాస్ రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

ముంపు బాధితులను ఆదుకుంటాం..

జూరాల బ్యాక్ వాటర్ కింద ముంపునకు గురైన బాధితులను ఆదుకుంటామని ఎమ్మెల్యే అన్నారు. మండలంలోని దాదాన్‌పల్లి గ్రామంలో రేషన్ షాపు ప్రారంభించి లబ్ధిదారులకు బియ్యం అందజేశారు. ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హన్మంతు, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలి

కృష్ణా: మండలంలోని గుడెబల్లూర్‌లో దోమల నివారణకు అధికారులు ఫాగింగ్ చేయించాలని మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ మండల నాయకుడు అంబ్రేష్ అన్నారు. మంగళవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ.. దోమల బెడద ఎక్కువగా ఉందని గత కొంత కాలంగా ఈ విషయంపై అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. అధికారులు స్పందించకపోతే గ్రామ పంచాయతీ ఎదుట నిరసన తెలుపనున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపిక

కోస్గి: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు భౌతికశాస్త్ర టాలెంట్ టెస్ట్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికై నట్లు భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు రాజేందర్‌రావు, వెంకట్‌రాములు, మధుసూధన్‌రెడ్డి మంగళవారం తెలిపారు. విద్యార్థులు తానియా ఫాతిమా, నిహారికను ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, పలువురు అభినందించి మొమెంటో అందజేశారు.

హైటెన్షన్ తీగలు తొలగించాలని వినతి

మరికల్: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ప్రమాదభరింతంగా ఉన్న 11 కేవీ హైటెన్షన్ విద్యుత్ తీగలు తొలగించాలని మంగళవారం ఎమ్మెల్యే పర్ణికారెడ్డికి మాజీ ఎంపీటీసీ గోపాల్, కాలనీ వాసులు విన్నవించారు. హైటెన్షన్ విద్యుత్ తీగల కారణంగా ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. గత పదేళ్ల నుంచి ట్రాన్స్‌కో శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదన్నారు. స్పందించిన ఎమ్మెల్యే తర్వలోనే విద్యుత్ తీగలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ముసాయిదా జాబితా విడుదల

మద్దూరు: ఎంపీటీసీల స్థానాల పునర్విభజనకు అధికారులు సన్నద్ధమయ్యారు. మద్దూరు మండల పరిషత్‌కు 10 ఎంపీటీసీ స్థానాలు, కొత్తపల్లి మండల పరిషత్‌కు 5 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి ముసాయిదా జాబితాను రెండు మండలాల మండల పరిషత్ కార్యాలయాల్లో ఎంపీడీఓలు మంగళవారం విడుదల చేశారు. నోటిఫికేషన్‌లో పొందుపర్చిన పోలింగ్ స్టేషన్లు, నామినేషన్ల క్లస్టర్లు, తదితర అంశాలపై ఈనెల 13 వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు ఎంపీడీఓలు నర్సింహారెడ్డి, కృష్ణారావ్‌లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల జాబితా విడుదల..

ఊట్కూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాల జాబితాను అధికారులు విడుదల చేశారు. 23 గ్రామ పంచాయతీల్లో 16 ఎంపీటీసీ స్థానాలకు గాను 76 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గురువారం వివిద పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ రాజు, కార్యదర్శి శ్రీనివాస్ రావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ: మండల పరిషత్ కార్యాలయంలో ఓటరు ముసాయిదా జాబితాను మంగళవారం ఎంపీడీఓ సాయిప్రకాష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 13వ తేదీ వరకు అభ్యంతరాలు తెలియజేయాలన్నారు. అఖిల పక్ష సమావేశం నిర్వహించి 15న తుది జాబితా విడుదల చేస్తామని పేర్కొన్నారు.



మద్దూరులో జాబితా విడుదల చేస్తున్న అధికారులు

మాగనూర్: మండల వ్యాప్తంగా 38 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసినట్లు ఎంపీడీవో రహమ్మతుద్దీన్ తెలిపారు. కార్యాలయంలోని నోటీస్ బోర్డుపై పోలింగ్ బూత్‌ల వివరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అభ్యంతరాలను ఈనెల 13వ తేదీ వరకు లిఖిత పూర్వకంగా అందజేయాలని పేర్కొన్నారు.

అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు



పోటీల్లో తలపడుతున్న వృషభాలు

నర్వ: శరణు సిద్ధలింగ మహారాజ్ జాతర సందర్భంగా మంగళవారం మఠం ఆవరణలో ఒంగోలు జాతి ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించారు. నాలుగు పళ్ల విభాగంలో జరిగిన ఈ పోటీలు హోరాహోరీగా జరిగాయి. అనంతరం దాతలు నాగన్నగారి శ్రీనివాస్‌రెడ్డి, వివేకవర్ధన్‌రెడ్డి విజేతలకు మఠం నిర్వాహకులు ప్రత్యేక మెమొంటో, నగదు బహుమతులు అందజేశారు. బుధవారం ఆరుపళ్ల విభాగంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాంపూర్ సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్యసాగర్, జిల్లా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హిందుత్వం మతం కాదు.. జీవన విధానం

నారాయణపేట టౌన్: హిందుత్వం మతం కాదు జీవన విధానమని విద్యా భారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్, సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్వత్ సదస్సుకు ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. పర్యావరణ పరిరక్షణ మన జీవనంపై భారత కేంద్రీకృత విద్య మన జీవన విలువలు, జీవన శైలి తెలియజేస్తుందన్నారు. కల్చరల్ మార్క్సిజం దాని పరిణామాలపై వక్త చామర్తి ఉమామహేశ్వర్ రావు ప్రసంగించారు. కార్యక్రమంలో ఎస్.ఎ



సమావేశంలో వక్తలు, ప్రజలు

స్.ఎం జిల్లా గౌరవ అధ్యక్షుడు రతంగ పాండు రెడ్డి, అధ్యక్షుడు గోపన్ భయి బాల్‌రాజు పలువురు పాల్గొన్నారు.

ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్‌గా తిరుమలేష్

నారాయణపేట: స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్‌గా తిరుమలేష్‌ను మంగళవారం జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ కళాభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు సందే కార్తీక్ మాదిగ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్తీక్ మాట్లాడుతూ.. మాదిగల హక్కులు, ఏబీసీడీ వర్గీకరణ, 59 ఉపకులాల సమన్యాయం కోసం ఎంఎస్ఎఫ్ పోరాటాల్లో ముందుంటుందన్నారు. కార్యక్రమంలో దళిత, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సెమినార్‌కు ఎంపిక

కోస్గి రూరల్: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రస్థాయి సెమినార్‌కు మండల పరిధిలోని మీర్జాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు వార్ల మల్లేషం ఎంపికయ్యారు. రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ డైరెక్టర్ రమేష్ ఉత్తర్వులు జారీ చేసినట్లు మల్లేషం తెలిపారు. పాఠశాల స్థాయి నుంచి పర్యావరణ సంక్షోభ నివారణపై అవగాహన అనే అంశానికి సంబంధించిన పత్రాలు ఎంపికైనట్లు పేర్కొన్నారు.

చేనేత కార్మికులను ఆదుకోవాలి

నారాయణపేట రూరల్: చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించి వారిని ఆదుకోవాలని అఖిల భారత చేనేత కార్మిక సంఘం కో కన్వీనర్ కెంచె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలంలోని కోటకొండ, వీరపల్ల గ్రామాల్లో మంగళవారం పర్యటించి నేతన్నల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈనెల 13న సహకార భారతి ఆధ్వర్యంలో చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నారాయణపేటలో నిర్వహిస్తున్న చేనేత కార్మికుల సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశానికి సహకార భారతి చేనేత విభాగం అఖిల భారత అధ్యక్షుడు అనంతకుమార్ మిశ్రా, సహకార భారతి రాష్ట్ర కార్యదర్శి నాగిళ్ల కుమారస్వామి హాజరవుతారని తెలిపారు. ప్రభుత్వంతో పోరాటం చేసి న్యాయం చేసేందుకు కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో రఘు రాములు, రామకృష్ణ, రాములు, భాస్కర్, నారాయణ, బాలస్వామి, ప్రవీణ్, సంతోష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కెంచె శ్రీనివాసులు

నాణ్యత విషయంలో అలసత్వం వద్దు

కృష్ణా: విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యత విషయంలో నిర్వాహకులు అలసత్వం వహించొద్దని మండల ప్రత్యేక అధికారి ఖలీల్ అహ్మద్ అన్నారు. మంగళవారం మండలంలోని ఖాన్‌దొడ్డి ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదిని పరిశీలించి నాణ్యమైన సరుకులు వినియోగించాలన్నారు. పాఠశాల రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాఘవేంద్ర, ఉపాధ్యాయుడు మోహన్, సిబ్బంది తాయప్ప, మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి..

కొత్తపల్లి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని తహసీల్దార్ జయరాములు, ఎంఆర్ఐ శ్రావణ్ అన్నారు. మండలంలోని అల్లీపూర్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, వంట ఏజెన్సీ సిబ్బందికి సూచనలిచ్చారు. బియ్యం నిల్వలు, స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన..

మద్దూరు: మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీఓ నర్సింహారెడ్డి వంట ఏజెన్సీ సిబ్బంది, ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మండలంలోని రెనివట్ల ఎంపీపీఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఖాన్‌దొడ్డి పాఠశాలలో వంటగది పరిసరాలు పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి ఖలీల్

నాణ్యతలో రాజీపడొద్దు..

మాగనూర్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మాగనూర్ ఇన్‌చార్జి ఎంపీఓ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం ఆమె మండల పరిధిలోని నేరడగం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులతో ముచ్చటించి పాఠ్యంశాలపై ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం అందించాలి..

కోస్గి: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ బక్క శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. భోజనం సక్రమంగా వడ్డించని పక్షంలో ఫిర్యాదు చేసేందుకు ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఆర్ఐ సుభాష్, ఇన్‌చార్జి హెచ్‌ఎం శ్రీరాములు, రాజేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.